## ఎడిటర్ వ్యూ

### బాబు గుబులు:
### ఈ సారైనా - కలుస్తారా.. ? -

కూటమి పార్టీల కలివిడి వ్యవహారం.. మరోసారి చర్చకు వచ్చింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే కూటమి పార్టీల నాయకుల కీలక సమావేశం జరిగింది. ఈ సమయంలో మరోసారి చంద్రబాబు కలివిడి పాలిటిక్స్‌కు పిలుపునిచ్చారు. వచ్చే వారం నుంచి కూటమి పార్టీలు సంయుక్తంగా ప్రజల మధ్యకు వెళ్లాల ని ఆయన తేల్చి చెప్పారు. రెండేళ్ల పాలనకు సంబంధించిన విషయాలను ప్రజలకు వివరించాలని చేసిన మేలును పేర్కొనాలని ఆయన చెప్పారు.దీనికి మూడు పార్టీలు కలిసి రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అయితే.. చంద్రబాబు ఇలా కూటమి పార్టీల కలివిడి, ఉమ్మడి ప్రచారం.. ప్రజల మధ్యకు వెళ్లే అంశాలపై మాట్లాడడం ఇదే తొలిసారికాదు. గతంలో కూడా ఆయన కలివిడి కోసం ఏకంగా మూడు పార్టీల నాయకులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం విషయంపై చర్చకు వచ్చినప్పుడు.. వైసీపీకి దీటుగా బదులు ఇచ్చేందుకు కూటమి పార్టీలు కలిసి పనిచేయాలని చంద్రబాబు కోరారు.కానీ, ఆ సమయంలో బీజేపీ నాయకులు పన్నెత్తు మాట కూడా అనలేదు. పైగా.. ఎవరికి వారు అన్నట్టుగా ఈ సమస్య తమదికాదన్నట్టుగా ఉన్నారు. దీంతో టీడీపీ నాయకులే ఈ విషయానికి కౌంటర్లు ఇచ్చారు. ఈ పరిస్థితిపై అప్పట్లోనే ఆవేదన వ్యక్తం చేసిన చంద్రబాబు.. పరిస్థితిని మార్చేందుకే సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. కానీ, ఆ సమన్వయ కమిటీలోనూ సమన్వయం లోపించింది. ఫలితంగా.. ఎలాంటి ముందడుగు పడలేదు.ఇక, తాజాగా రెండేళ్ల పాలనను ప్రజల మధ్యకు తీసుకువెళ్లేందుకు కలిసి రావాలని చంద్రబాబు మరోసారి పిలుపునిచ్చారు. అందరూ కలిసి ప్రజల మధ్యకువెళ్దామని.. చెప్పారు. అంతేకాదు.. ఈ నెలలోనే మూడు చోట్ల బహిరంగ సభలకు కూడా చంద్రబాబు ప్రణాళిక రెడీ చేశారు. విశాఖ సహా అమరావతిలో ఈ సభల ను నిర్వహించనున్నారు. మరి ఈ క్రమంలో అయినా.. కూటమి పార్టీలు, ముఖ్యంగా బీజేపీ రాష్ట్ర నాయక త్వం కలిసి వస్తుందా? రాదా? అనేది చూడాలి.

# భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు..
# తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి (రీప్లేస్‌మెంట్ లెవెల్) కంటే కిందకు పడిపోయిందని ఆయన హైలైట్ చేశారు.ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గింది. ముఖ్యంగా, బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా ఏళ్ల క్రితమే పడిపోయింది" అని తన పోస్టులో పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) ప్రతి మహిళకు 2.1 పిల్లలు అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.9కి క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.2కి పడిపోయిందని, ఇది ఫిన్‌లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొంది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువ అని స్పష్టం చేసింది. సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి, దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే, జననాల రేటు తగ్గుతున్నప్పటికీ, 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం, మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

## రాజకీయాల్లోకి రాఘవ లారెన్స్?..

- మొదటి పేజి తరువాయి

వినిపిస్తున్నాయి. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తరఫున ఆయన తిరుచ్చి ఈస్ట్ అసెంబ్లీ ఉపఎన్నికలో పోటీ చేయబోతున్నారంటూ మీడియాలో విస్తృతంగా కథనాలు వస్తున్నాయి. ఈ ప్రచారంపై స్పందించిన లారెన్స్, తన భవిష్యత్తుకు సంబంధించి ఒక అత్యంత కీలకమైన నిర్ణయాన్ని జూన్ 11న ప్రకటించనున్నట్లు తెలిపి ఉత్కంఠను మరింత పెంచారు.

**ఏమిటీ ప్రచారం?**

తమిళనాడులోని 'తిరుచ్చి ఈస్ట్' అసెంబ్లీ నియోజకవర్గానికి త్వరలో ఉపఎన్నిక జరగనుంది. సీఎం విజయ్ రాజీనామాతో ఈ స్థానం ఖాళీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, ఈ ఉపఎన్నికలో విజయ్ పార్టీ టీవీకే అభ్యర్థిగా రాఘవ లారెన్స్ బరిలోకి దిగుతారని వార్తలు వెల్లువెత్తాయి. సోషల్ మీడియాతో పాటు ప్రధాన మీడియా ఛానెళ్లలోనూ ఇదే అంశంపై చర్చ జరగడంతో, లారెన్స్ రాజకీయ ప్రవేశం ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి.

**ఊహాగానాలపై లారెన్స్ క్లారిటీ**

ఈ వార్తలు శ్రుతిమించడంతో రాఘవ లారెన్స్ స్వయంగా ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. "గత కొన్ని రోజులుగా నేను తిరుచ్చి ఈస్ట్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై క్లారిటీ కోసం మీడియా మిత్రులు నన్ను సంప్రదిస్తున్నారు. ఈ ఊహాగానాలకు తెరదించడానికే ఈ ప్రకటన చేస్తున్నాను" అని ఆయన తన నోట్‌లో పేర్కొన్నారు. తాను ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ సమర్పణలో వస్తున్న 'బెంజ్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నానని, ఆ షెడ్యూల్ జూన్ 10తో ముగుస్తుందని స్పష్టం చేశారు.

**జూన్ 11న అసలు విషయం**

తన ప్రకటనకు ముగింపు ఇస్తూ లారెన్స్ మరింత ఆసక్తిని రేకెత్తించారు. "షూటింగ్ పూర్తయిన మరుసటి రోజు, అంటే జూన్ 11వ తేదీ, గురువారం ఉదయం 9:30 గంటలకు మా అమ్మ ఆశీస్సులతో నా జీవితానికి సంబంధించిన ఒక అత్యంత ముఖ్యమైన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తాను" అని వెల్లడించారు. లారెన్స్ రాజకీయాల్లోకి వస్తారా? వస్తే ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారు? లేక మరేదైనా కొత్త విషయం ప్రకటిస్తారా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జూన్ 11 వరకు ఆగాల్సిందే. ఆయన ప్రకటన కోసం అభిమానులు, రాజకీయ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## నేడు పశ్చిమ గోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- మొదటి పేజి తరువాయి

జారీ చేసిన పాస్‌పుస్తకాల్లోని తప్పులను సరిదిద్ది, పారదర్శకమైన రీతిలో కొత్త పాస్‌పుస్తకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రైతుల సమక్షంలోనే భూములను రీ-సర్వే చేసి, వారి ఆమోదం తర్వాతే తుది రికార్డులను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతీ నెలా ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా రైతులతో సమావేశమై, వారి సమక్షంలోనే అధికారులతో భూ వివరాలను చదివించి పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు.

**6 నెలల్లో 26.46 లక్షల పాస్‌పుస్తకాల పంపిణీ**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, జనవరి నుంచి రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి కాగా, అందులో 6,459 గ్రామాలకు చెందిన 26.46 లక్షల మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ప్రభుత్వం అందించింది. రానున్న 9 నెలల్లో మరో 10,357 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి, 67.32 లక్షల పాస్‌పుస్తకాలను పంపిణీ చేయాలని సీఎం లక్ష్యంగా నిర్దేశించారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్లాక్‌చైన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తోంది. దీని ద్వారా ప్రతీ భూ యూనిట్‌కు ఒక శాశ్వత బ్లాక్‌చైన్ ఐడీ కేటాయిస్తున్నారు. తద్వారా రికార్డులను తారుమారు చేయడం అసాధ్యం. సర్వే నుంచి తుది రికార్డు వరకు ప్రతి దశలోనూ రైతు ఈ-కేవైసీని తప్పనిసరి చేశారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

సోమవారం ఉదయం 10:25 గంటలకు అమరావతి నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, 11 గంటలకు సిద్ధాంతం గ్రామానికి చేరుకుంటారు. 11:15 గంటలకు 'మీ భూమి-మీ హక్కు' ప్రజా వేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:30 గంటలకు రైతులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం 3:15 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలు ముగించుకుని సాయంత్రం 5:35 గంటలకు తిరిగి అమరావతికి చేరుకుంటారు.

## హైదరాబాదులో చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధం...

- మొదటి పేజి తరువాయి

భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి స్వయంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఫ్యాన్లు, కూలర్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, సీపీఆర్ బృందాలను సిద్ధంగా ఉంచారు. భద్రత కోసం పోలీసులు, షీ టీమ్స్, సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం పంపిణీ నేపథ్యంలో నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు జూన్ 8 ఉదయం 6 గంటల నుంచి

జూన్ 9 రాత్రి 8 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఆర్టీసీ బస్సులు, వ్యాన్లలో వచ్చేవారు గాంధీభవన్ లేదా గృహకల్ప వద్ద, ఆటోల్లో వచ్చేవారు షెజాన్ హోటల్ వద్ద దిగి గ్రౌండ్స్‌కు చేరుకోవాలి. ఈ నేపథ్యంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

## తెలంగాణలో స్కూళ్లకు వేసవి సెలవులు పొడిగింపు..

- మొదటి పేజి తరువాయి

తేదీని పునఃపరిశీలించాలని ప్రభుత్వం వద్దకు పలు అభ్యర్థనలు వచ్చాయి.ఈ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సెలవులను పొడిగించడమే సరైనదని భావించింది. దీనితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు జూన్ 15వ తేదీ సోమవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయని విద్యాశాఖ స్పష్టం చేసింది.

## సత్యనారాయణ గారూ.. రేపు కలుద్దాం'.. సీఎం చంద్రబాబు పోస్ట్

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు సభకు వెళ్లేందుకు సత్యనారాయణ సిద్ధమయ్యారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతుండగా ఓ యువకుడు వీడియో తీసి సోషల్ మీడియోలో పోస్ట్ చేశాడు. ఈ విషయం తెలుసుకుని సీఎం చంద్రబాబు స్పందించారు. 'సత్యనారాయణ గారూ.. రేపు సిద్ధాంతంలో కలుద్దాం' అని పోస్ట్ చేశారు.

## మా కార్యకర్తలు తలచుకుంటే కాంగ్రెస్ నేతలు గ్రామాల్లో తిరగలేరు

- మొదటి పేజి తరువాయి

తీసుకునే రైతులకు పరిహారం ఇవ్వాల్సిందే. రైతులు వ్యతిరేకిస్తున్నా.. కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపన చేశారు. రైతులకు పరిహారం ఇచ్చాకే పండ్ల మార్కెట్ పెట్టాలి. కాంగ్రెస్ నేతలు రైతుల భూములు కాజేస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేయకుండా వారిని ఇబ్బందులు పెడుతున్నారు. కేంద్రం నుంచి రూ.13లక్షల కోట్లు తెలంగాణకు ఇచ్చాం. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులపై సచివాలయం వద్ద చర్చకు సిద్ధంగా ఉన్నాం" అని రామచందర్‌రావు అన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!

- మొదటి పేజి తరువాయి

నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన కరవు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, కొత్త వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ను అమలు చేయాలని నాయకులు ప్రధానంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాలపై త్వరగా స్పందించకపోతే ఉద్యమించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం 13 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ సోమవారం (జూన్ 8) నుంచి తన కార్యాచరణను ప్రారంభిస్తుందని వెల్లడించారు.

తమ పోరాటానికి ఇతర ఉద్యోగ సంఘాల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాగా, ఏపీఎస్ఆర్టీసీ భవిష్యత్తు కార్యాచరణపై సోమవారం మరో ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు నాయకులు తెలిపారు.

## పవన్ కల్యాణ్ సంచలన నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన కమిటీ రద్దు

- మొదటి పేజి తరువాయి

జారీ చేశారు. జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు.నెల్లూరు జిల్లాలో నాయకుల మధ్య తీవ్రమైన విభేదాలు, క్రమశిక్షణారాహిత్యం పెరిగిపోయిందని పార్టీ అధిష్ఠానం దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. నాయకులు పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, వారి వైఖరి వల్ల కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జన సైనికులు, పార్టీ మద్దతుదారుల నుంచి ఫిర్యాదులు అందాయని పవన్ కల్యాణ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

"క్రమశిక్షణ లేని చోట వ్యవస్థను సక్రమంగా నిర్వహించలేం. అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అని పవన్ వివరించారు. కొద్ది రోజుల క్రితమే ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని కూడా ఇదే కారణాలతో రద్దు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అదే తరహా చర్యను ఇప్పుడు నెల్లూరు జిల్లా విషయంలోనూ తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిర్ణయంతో జిల్లా సమన్వయ బాధ్యతలు చూస్తున్న వారితో సహా కమిటీల్లోని సభ్యులందరూ తమ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లయింది. కొత్త కమిటీని నియమించేంత వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షిస్తామని జనసేన స్పష్టం చేసింది.

## టీవీకే ప్రభుత్వం మూడు నెలలైనా ఉంటుందా?:

- మొదటి పేజి తరువాయి

2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచే డీఎంకే 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం క్షేత్ర స్థాయిలో చర్యలు మొదలు పెట్టిందని వెల్లడించారు.బూత్ స్థాయి ఏజెంట్లను నియమించడం, ప్రాంతీయ సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నా అధికారంలోకి రాలేకపోయామని అన్నారు.కానీ కొందరు మాత్రం ఓటర్లను కలవకపోయినా, బూత్ ఏజెంట్లను నియమించకపోయినా గెలిచి ప్రభుత్వాన్ని ( ఏర్పాటు చేశారని స్టాలిన్ అన్నారు. అటువంటి ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉంటుందని తాను అనుకోవట్లేదన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడాన్ని నివారించాలనే ఏకైక ఉద్దేశంతోనే టీవీకే (ు౦ఖ)కు మద్దతిచ్చేందుకు తమ కూటమిలోని భాగస్వామ్య పక్షాలను అనుమతించామని పేర్కొన్నారు. అలా చేయకపోతే తమిళనాడులో భాజపా పాలనకు మార్గం సుగమం అయ్యేదన్నారు. తమ కూటమిలోని పార్టీలు మద్దతు ఇవ్వడం వల్లే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందన్నారు.

# 78 ఏళ్ల స్వతంత్ర భారతంలోనూ గుర్తింపులేని మైనకోట గ్రామం



- ఆధార్, రేషన్, రహదారి లేక నిత్య ఇబ్బందులు..
- అధికారుల స్పందన కోరుతున్న గిరిజనులు

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 7:** సాంకేతికతతో ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలోనూ కనీస మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ గుర్తింపులకు నోచుకోని గ్రామం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గూడెంకొత్తవీధి మండలం గాలికొండ పంచాయతీ పరిధిలోని మైనకోట గ్రామం దయనీయ పరిస్థితుల్లో కాలం గడుపుతోంది. దాదాపు ఐదు దశాబ్దాలుగా సుమారు 25 కుటుంబాలు ఈ గ్రామంలో నివాసం ఉంటున్నప్పటికీ, గ్రామానికి ఇప్పటికీ ఆధార్, రేషన్ వంటి ప్రాథమిక గుర్తింపులు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక రికార్డుల్లో గ్రామం ఉందో లేదో కూడా స్పష్టత లేని పరిస్థితి నెలకొంది. ఇటీవల పీవీటీజీ (ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగలు) సర్వే నిమిత్తం గ్రామానికి చేరుకున్న పేతురు, రమేష్ అనే యువకులు అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయారు. కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల జీవన విధానం వారిని కంటతడి పెట్టించింది. గ్రామ ప్రజలు సచివాలయ సేవలను పొందాలంటే సుమారు 30 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి రహదారి, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఆధార్, రేషన్ వంటి ప్రభుత్వ గుర్తింపులు అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. మైనకోట గ్రామ దుస్థితిపై సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# పల్లా సింహాచలంకి ఘన నివాళులు అర్పించన టిడిపి శ్రేణులు



**గాజువాక : పెన్ పవర్, జూన్ 07:** కార్మిక బంధువు, ప్రజాదరణ కలిగిన నాయకుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి పల్లా సింహాచలం ప్రథమ వర్ధంతి 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . పల్లా సింహాచలంని ప్రతి ఒక్కరు కూడా ఆదర్శంగా తీసుకోవాలని, కార్మికుల కోసం ప్రజల కోసం నిత్యం ఆయన తపించేవారని ఈ గాజువాక నియోజకవర్గానికి మంచి సేవ చేసే నాయకుల్ని అందించారని దశేంద్ర అన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు ఉపాధ్యక్షుడు కరణం సత్యారావు , మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ , కోసూరి తాతారావు, బలిరెడ్డి సత్యనారాయణ,వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు ,హాస్పిటల్ డైరెక్టర్స్ డొక్కా రమేష్ , రవణమ్మ నూకరాజు , గొల్లవిల్లి కమాండో నూకరాజు, పొన్నగంటి వెంకటరమణ, ఊరుకూటి అప్పలరాజు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, వార్డు ఉపాధ్యక్షుడు కడవల రమణ, మెల్లి అప్పారావు, కరణం సన్నీ, కరణం అప్పారావు, కొర్రాయి జగదీష్, నందగోపాల్, బంతి కోళ్ళ సత్తిబాబు, గాజువాక నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు గంతకోరు సత్యవతి, వార్డ్ మహిళా జనరల్ సెక్రెటరీ రావాడ శిరీష, వార్డ్ టీడీపీ జనరల్ సెక్రెటరీ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ టిడిపి కార్యాలయంలో విస్తృత శిక్షణా తరగతులు





- ఓటర్ల జాబితా పారదర్శకతకు కార్యకర్తలు కృషి చేయాలి ప్రభుత్వ విప్ గణబాబు
- ప్రతి అర్హుడి ఓటు నమోదు, దొంగ ఓట్ల తొలగింపే లక్ష్యం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూన్ 7 :** ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ఎస్.ఐ.ఆర్)పై విశాఖ పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విస్తృత స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), యూనిట్ ఇన్‌చార్జ్‌లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటర్ల జాబితాయే పునాదని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. దొంగ ఓట్ల తొలగింపు, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, వలస వెళ్లిన వారి వివరాల సవరణ వంటి అంశాల్లో బూత్ స్థాయి కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని కోరారు.

రాబోయే రోజుల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి సేకరిస్తారని, ఈ ప్రక్రియలో ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిని బీఎల్ఓలు సందర్శించేలా బీఎల్ఏలు పర్యవేక్షించాలని, ఫారాలలో ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదవుతున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు.

జూలై 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని గణబాబు తెలిపారు. అలాగే మరణించినవారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించే ప్రక్రియలో వార్డు స్థాయి ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. ఆధార్, ఇతర గుర్తింపు పత్రాల వివరాలను నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జూలై 21న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి సెప్టెంబర్ 22న తుది జాబితా వెలువడే వరకు పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడి ఓటు హక్కును పరిరక్షించడం, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగస్వాములు కావడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బాధ్యత అని గణబాబు పేర్కొన్నారు. ఎస్.ఐ.ఆర్ శిక్షణ ద్వారా పొందిన అవగాహనను ప్రజలకు చేరవేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు దుంబ్రిగూడ లో ప్రజా పరిష్కార వేదిక

**దంబ్రిగుడ పెన్ పవర్ జూన్ 7:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నందు ప్రజా పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) ఉదయం 10 గంటల నుంచి జరుగుతుంది అని స్థానిక మండల పరిషత్ అధికారి సి హెచ్ విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమమునకు మండల ప్రజలు వారి సమస్యలను అర్జీలను, పిర్యాదులు నేరుగా అందజేయవచ్చు అని తెలిపారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్లు పాలనపై రౌండ్ టేబుల్ సమావేశం

## వైసీపీ ముంచంగిపుట్టు మండల అధ్యక్షులు పాంగి పద్మారావు.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 07.** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై అరకు నియోజకవర్గ కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముంచింగిపుట్టు మండల అధ్యక్షులు పాంగి పద్మారావు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ.. అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ బడుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రాష్ట్రంలో గత రెండేళ్ల చంద్రబాబు కూటమి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల అనుబంధ విభాగాల ప్రతినిధులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, మేధావులు, నిరుద్యోగ యువత, గిరిజన యువకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# జననేతకు ఘన నివాళులు



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, జూన్ 07:** మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధి వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యుడు పల్లా సింహాచలం ప్రధమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ జివిఎంసి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని ముందుగా పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పల్లా సింహాచలం సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, డివి అప్పారావు, దానయ్య, బొడ్డేటి సత్తిబాబు, ఆదినారాయణ, జీవి రమణ,కడుపుట్ల శ్రీను, భాగ్యలక్ష్మి, సన్యాసిరావు, సూరిబాబు, దొర, సింహాద్రి, వెంకటేస్వర్లు, రమేష్, కణితి ఈశ్వరరావు, బొండా అప్పలనాయుడు, బర్రెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 92వ వార్డులో రూ.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఎమ్మెల్యే గణబాబు కృషితో మౌలిక వసతుల అభివృద్ధి**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జూన్ 7 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం 92వ వార్డు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నరసింహానగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు అలాగే ఇందిరానగర్‌లో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ గణబాబు కృషితో సుమారు రూ.40 లక్షల వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. నరసింహానగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే ప్రజలకు అనేక సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి దాడి రమేష్ నాయుడు, వార్డు అధ్యక్షుడు కంపర ఆనంద్, కనకకుమార్, తులసిరామ్, సూరిబాబు, శ్రీను, రెడ్డి, మహిళా నాయకురాళ్లు పిడుగు మంగలక్ష్మి, గౌరీ, దేవి, కవిత, ఏఈ చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు





**కూర్మాన పాలెం: పెన్ పవర్, జూన్ 07:** జీవీఎంసీ స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా ముగిశాయి . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాకర్స్ పార్కులో కరాటే మాస్టర్ కిషోర్ సారధ్యంలో సుమారు 40 మంది బాలబలికులకు కరాటే కోచింగ్ ఇవ్వడం జరిగిందని నేటి సమాజంలో బాలికలకు ఆత్మరక్షణ శారీరక దృఢత్వానికి ఈ కరాటే చాలా ఉపయోగం రాష్ట్ర ప్రభుత్వం జీవీఎంసీ వారు ఏర్పాటు చేసిన ఇలాంటి సమ్మర్ క్యాంపులు మరింత మంది వినియోగించుకొని ఈ సమ్మర్ క్యాంపు పిల్లలకు ఒక మధురమైన జ్ఞాపకం అని అన్నారు . ఈ కార్యక్రమంలో శ్రీ తిరుమల సంక్షేమ సంఘం ప్రతినిధులు విశ్వేశ్వరరావు ,పరమానందం, సన్యాసిరావు, వెంకట్రావు కామరాజు, రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సెక్రటరీలో వరలక్ష్మి, జానకి బాల బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పెద్దల సభకు యువ సంచలనం





**రాజ్యసభకు చింతకాయల విజయ్ ఎంపికపై సర్వత్రా హర్షం**

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 07) :**పెద్దల సభకు యువ సంచలనం చింతకాయల విజయ్ ను ఎంపిక చేయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది. 2009 ఎన్నికల నుండి ప్రత్యక్ష రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్న చింతకాయల విజయ్ పడిన కష్టానికి తగ్గ ఫలితం వచ్చింది. సీనియర్ టిడిపి నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడుగానే కాకుండా, తనకంటూ సొంత ఇమేజ్ ను సృష్టించుకున్న వ్యక్తి చింతకాయల విజయ్. ఐ టిడిపిని స్థాపించి డిజిటల్, సోషల్ మీడియా రంగంలో తెలుగుదేశం పార్టీకి ఒక బలమైన వేదికను ఏర్పాటు చేశారు. 2014 ఎన్నికల నుండి ఎంపీ టికెట్ ఆశించినప్పటికీ, పార్టీ అవసరాలకు అనుగుణంగా తన వ్యక్తిగత లక్ష్యాలను పక్కన పెట్టారు. నాలుగున్నర దశాబ్దాలుగా అయ్యన్న కుటుంబం తెలుగుదేశం పార్టీకి విధేయులుగా ఉండటం వల్ల వచ్చిన గుర్తింపుగా పార్టీ క్యాడర్ భావిస్తుంది. ఉన్నత విద్యను అభ్యసించడం, సమకాలీన రాజకీయాలపై మంచి పట్టు ఉండటం, హిందీ ఇంగ్లీష్ భాషలలో అనర్గళగా మాట్లాడటం విజయ్ కు అదనపు అర్హతలుగా నిలిచాయి. ముఖ్యంగా 2019 ఎన్నికల తర్వాత ప్రతిపక్షంగా అప్పటి ప్రభుత్వాన్ని నిలదీయడం, వేధింపులను తట్టుకొని నిలబడటం పార్టీ అధిష్ఠానం ప్రత్యేకంగా గుర్తించింది అనడంలో సందేహం లేదు. రాజ్యసభ రేసులో హేమాహేమీలు ఉన్నప్పటికీ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ తో ఉన్న పరిచయాలు, పార్టీ కోసం చేసిన త్యాగాలు, పదవి వరించడానికి కారణమయ్యాయి. సహజంగా రాజ్యసభకు సీనియర్లు, మల్టీ మిలీనియర్లను, పార్టీకి ఆర్థికంగా సహకరించిన వారిని ఎంపిక చేస్తుంటారు. కానీ ప్రస్తుతం లోకేష్ నాయకత్వంలో పార్టీలోకి యువ రక్తం నింపుతున్నారు. పెద్దల సభకు యువకులను ఎంపిక చేయడం ద్వారా తన ఉద్దేశాన్ని స్పష్టం చేశారు. రాజ్యసభకు చింతకాయల విజయ్ పేరు ప్రకటించగానే నర్సీపట్నంలో సందడి నెలకొంది. పార్టీ కార్యకర్తలు రోడ్డెక్కి సంబరాలు చేసుకున్నారు. నర్సీపట్నం లోని ప్రధాన కూడళ్ళల్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఆదివారం ఉదయం రాజ్యసభకు విజయ్ పేరును ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, పార్టీ అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావులకు కృతజ్ఞతలు తెలుపుతూ నర్సీపట్నం ప్రధాన రహదారులపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ వేయడం, పార్లమెంటు సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేయడం ఇక లాంఛనమే. ఆరు సంవత్సరాల కాలం ఉండే ఈ పదవికి చింతకాయల విజయ్ మరింత వన్నె తెచ్చి, ఈ ప్రాంత అభివృద్ధికి తండ్రితో పాటు కృషి చేయాలని నర్సీపట్నం ప్రజలు కోరుతున్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా రాష్ట్రంలోనే నర్సీపట్నంకు అయ్యన్నపాత్రుడు గుర్తింపు తీసుకువస్తే, ఆయన వారసుడుగా విజయ్ నర్సీపట్నంకు ఢిల్లీ స్థాయిలో గుర్తింపు తెచ్చారని స్థానికులు అభినందిస్తున్నారు.

## అన్నదాత సుఖీభవ డబ్బులు పొందాలంటే ఈ పనులు తప్పనిసరి

**జూన్ 9 డెడ్‌లైన్.. ఆ తర్వాత మార్పులకు నో ఛాన్స్?**



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 7:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం 2026–27 రెండవ సంవత్సరం మొదటి విడత ఆర్థిక సహాయం జూన్ మూడో వారంలో విడుదల కానున్న నేపథ్యంలో రైతులు తమ వివరాలను వెంటనే సరిచేసుకోవాలని గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ అధికారి డి. గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పథకానికి సంబంధించి ఈ–కేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు జూన్ 9వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ–కేవైసీ రిజెక్ట్ అయిన రైతులు తమ ఆధార్ వివరాలను అందజేస్తే సంబంధిత ఉన్నతాధికారుల కార్యాలయం ద్వారా యాక్టివేట్ చేయించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.గత ఏడాది రెండవ విడతలో రైతు జీవించి ఉన్నప్పటికీ "డెత్"గా నమోదైన కేసులు, అలాగే "ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్"గా చూపించి అర్హులైన రైతులు ఉంటే వారి వివరాలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా ఎక్సెల్ ఫార్మాట్ మరియు సంతకంతో కూడిన పత్రాల రూపంలో పంపించాలని కోరారు. అదేవిధంగా ఎన్‌పీసీఐ ఇనాక్టివ్ ఖాతాలను యాక్టివేట్ చేసుకున్న రైతుల ఖాతాలకు కూడా పథక నిధులు జమ అయ్యే అవకాశం ఉందని వివరించారు.ఈ మార్పులు, సవరణలు అన్నీ జూన్ 9వ తేదీలోగా పూర్తి కావాలని, ఆ తర్వాత లబ్ధిదారుల జాబితా ఖరారు చేయబడుతుందని తెలిపారు. ఒకసారి జాబితా ఖరారైన తర్వాత మరో ఏడాది వరకు ఎటువంటి మార్పులు లేదా గ్రీవెన్స్ అవకాశాలు ఉండవని మండల వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను వెంటనే ధృవీకరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెద్ది సినిమా వివాదాస్పద వ్యాఖ్యలపై నేడు పేసా మండల కమిటీ అత్యవసర సమావేశం

**మండల పేసా అధ్యక్షుడు కోర్ర బలరాం**



**గూడెం కొత్తవీధి ,పెన్ పవర్, జూన్ 7:** ఇటీవల విడుదలైన పెద్ది సినిమాలో గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపిస్తూ, ఈ అంశంపై చర్చించేందుకు జీకేవీధి మండల పేసా కమిటీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది.మండల పేసా కమిటీ అధ్యక్షుడు కొర్ర బలరాం తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం (జూన్ 8) ఉదయం 11 గంటలకు జీకేవీధి ఎంఆర్‌వో కార్యాలయం వెనుక ఉన్న కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో సినిమా అంశంపై సమగ్రంగా చర్చించి, మండల కమిటీ సభ్యులు మరియు మండలంలోని పేసా మిత్రుల అభిప్రాయాలను తెలుసుకుని తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నారు. కావున మండల పేసా కమిటీ సభ్యులు, అన్ని పంచాయితీల పేసా గ్రామ కమిటీ మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు అందరూ తప్పనిసరిగా సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని అధ్యక్షుడు కొర్ర బలరాం కోరారు. ఎంతటి వారైనా గిరిజనులను కించపరిచే వాక్యాలు చేయరాదని హితవు పలికారు.

## డాక్టర్ నిరంజన్ రావు కి ఘనంగా నివాళులు



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 7 :** కోటబొమ్మాళిలో పది రూపాయల ఫీజుతో వైద్య సేవలు అందిస్తూ పేదల డాక్టర్ గా ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిన డా. సదాశివుని నిరంజన రావుకు ఘనంగా నివాళులర్పించారు. కోటబొమ్మాళి మండల కేంద్రం లోని శిష్టకరణ కులసంఘ భవనంలో ఆదివారం సంతాప సభ నిర్వహించి శిష్టకరణ కుల సంఘ నాయకులు ఆయన సేవలను కొనియాడారు. ఆయన కుమార్తె గిరిజ తండ్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మౌనం పాటించి "అమర్ రహే డాక్టర్ నిరంజన్" అంటూ నినాదాలు చేశారు. ఇదే సందర్భంగా ఇటీవల స్వర్గ స్తులైన రఘుపాత్రుని భాస్కరరావు, ఆర్టీవీ రమణమూర్తి (చంటి), లాయర్ కృష్ణపాత్రుని వెంకటరావు లకు కూడా సంతాపం తెలిపారు.

రెండు వారల క్రితం తీవ్ర అస్వస్థతతో హైదరాబాద్ వెళ్లి తన కుమారుడైన సదాశివునికి ప్రవీణ్ కుమార్ ఇంటిలో తుది శ్వాస విడిచారు. పదేళ్ల క్రితం తన కుమార్తె గిరిజ పేరుతో "గిరిజ క్లినిక్"ను ప్రారంభించారు. అర్ధరాత్రి అయిన మారుమూల గ్రామం అయినా పేద ప్రజలకు వైద్యం అందించేందుకు ఎప్పుడూ ముందుండేవారు. కరోనా మహమ్మారి సమయంలో స్వయంగా వైరస్ బారిన పడినా కోలుకున్న అనంతరం మరల ప్రజాసేవలో నిమగ్నమై వైద్య సేవలను నిరాటంకంగా కొనసాగించారు. రోగుల పరిస్థితిని బట్టి సరైన వైద్యుల వద్దకు పంపించేవారు. రోగులు పేదవారని అధికంగా వసూలు చేయొద్దని సిఫార్సు చేస్తూ మానవతా దృక్పథం కలిగిన వైద్యునిగా పేరు తెచ్చుకున్నారు. మందులు కొనుగోలు చేసే స్థోమత లేని వారికి తన సొంత డబ్బుతో మందులు అందించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎంపీపీ చక్రవర్తి



**టెక్కలి, పెన్ పవర్ జూన్ 7 :** నందిగాం మండలం దేవుపురం గ్రామం లో దేవిపురం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టి పిఎల్ క్రికెట్ పోటీలను ఆదివారం మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి ప్రారంభించారు. దేవుపురం ప్రీమియర్ లీగ్ పోటీల్లో మొదటి రోజు కణితివూరు– శివరాంపురం మధ్య జరిగిన మ్యాచ్ లో కణితివూరు టీం ఆరు పరుగులు తేడాతో గెలుపొంది. ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికైన అభి కి ట్రోఫి నందిగాం మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి ట్రోఫీ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లఖినాన మాధవరావు, కొల్లి చిన్నరావు, హై స్కూల్ చైర్మన్ కురుకోల లక్ష్మం నాయుడు , కొప్పుల ఉమామహేశ్వరరావు, దుప్పల జయకృష్ణ, శ్రీపాద వెంకటరావు, ఎదూరు దాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ మంజూరు చేయండి సారూ..!

**తల్లిదండ్రుల చొరవతో పాఠశాలకు తాత్కాలిక రక్షణ కంచె**

**గూడెంకొత్తవీధి,పెన్ పవర్,జూన్ 7:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెంకొత్తవీధి మండలం రింతాడ గ్రామపంచాయతీ పరిధిలోని కడుగుల మొదటి వీధి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు శాశ్వత ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొంది. జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో చిన్నారుల రక్షణ కోసం తల్లిదండ్రులే స్వచ్ఛందంగా ముందుకొచ్చి కర్రలతో తాత్కాలిక కంచె ఏర్పాటు చేశారు.పాఠశాల ఆవరణకు రక్షణ గోడ నిర్మించాలని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రహరీ లేకపోవడంతో పిల్లలు ఆటల సమయంలో రోడ్డుపైకి వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు."ఎవరో వచ్చి సమస్యను పరిష్కరిస్తారని ఎదురుచూడకుండా, పిల్లల భద్రత కోసం మేమే ముందడుగు వేశాం" అని తల్లిదండ్రులు తెలిపారు. కర్రలతో



ఏర్పాటు చేసిన తాత్కాలిక కంచె కొంతవరకు రక్షణ కల్పిస్తున్నప్పటికీ, శాశ్వత పరిష్కారం కాదని అన్నారు.విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే పాఠశాలకు ప్రహరీ గోడ మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యూరియా మరియు డీఏపీ కొనుగోళ్లకు కొత్త విధానం -- రైతులు అప్రమత్తంగా ఉండాలి



ఏపీఏఐఎంఎస్ ద్వారా ఎరువుల కొనుగోళ్లు తప్పనిసరి

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 7**: రైతులకు యూరియా, డీఏపీ తదితర ఎరువుల సరఫరాలో పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోందని గూడెం కొత్త వీధి మండల వ్యవసాయ అధికారి డి. గిరిబాబు తెలిపారు.ఆయన మాట్లాడుతూ, రైతులు పండించే పంటలకు సంబంధించిన వివరాలు ఏపీఏఐఎంఎస్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్‌పుట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్)లో నమోదు చేసిన ఆధారంగానే ఎరువుల కొనుగోళ్లకు అనుమతి ఉంటుందని చెప్పారు. రైతులు తమ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, సాగు భూమి వివరాలు, పండిస్తున్న పంటల వివరాలు తదితర సమాచారాన్ని సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఫిబ్రవరి 2025 నుంచి పంటల నమోదు ప్రక్రియ పూర్తిగా ఆటోమేటిక్ విధానంలో ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా జరుగుతోందని తెలిపారు. రైతులు తమ సాగు వివరాలు సరిచూసుకుని అవసరమైన మార్పులు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.అలాగే భూమి యజమాని మరణించిన సందర్భాల్లో వారసులు వెంటనే వారసత్వ ధృవీకరణ పత్రాలతో సంబంధిత అధికారులను సంప్రదించి రికార్డులను నవీకరించుకోవాలని సూచించారు. కౌలు రైతులు కూడా తమ సాగు వివరాలను నమోదు చేయించుకోవడం ద్వారా ఎరువుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూసుకోవాలని తెలిపారు.దేవాదాయ, ధార్మిక సంస్థల భూముల్లో సాగు చేస్తున్న రైతులు సైతం సంబంధిత ధృవీకరణ పత్రాలతో నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు.రైతులందరూ తమ పంటల వివరాలు ఏపీఏఐఎంఎస్ లో సక్రమంగా నమోదు అయ్యాయో లేదో ధృవీకరించుకుని, ఎరువుల కొనుగోలు సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డి. గిరిబాబు కోరారు.

## పెద్ది సినిమా డైరెక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి


**ఆదివాసీలను కించపరిచే సంభాషణలు తొలగించాలి : భారత్ ఆదివాసీ పార్టీ**



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, జూన్ 7:**పెద్ది సినిమాలో గిరిజనులను ఉద్దేశించి ఉపయోగించిన భాష అభ్యంతరకరంగా ఉందని, ఆ సినిమా దర్శకుడు బుచ్చిబాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమాలో కొన్ని పదాలు, సంభాషణలు ఉన్నాయని ఆరోపించారు. ఇలాంటి భాషను ఇతర కులాలను ఉద్దేశించి ఉపయోగించి ఉంటే ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యేవని పేర్కొన్నారు. ఆదివాసీలు ఈ దేశ మూలవాసులని, దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాష్ట్రపతి కూడా ఆదివాసీ సమాజానికి చెందిన వారేనని గుర్తు చేశారు. సినిమాలో ఉపయోగించిన అభ్యంతరకర పదజాలం యావత్ ఆదివాసీ సమాజాన్ని కించపరిచే విధంగా ఉందని, అందువల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్లు స్పందించి దర్శకుడిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆదివాసీలను అవమానించేలా ఉన్న సంభాషణలను వెంటనే తొలగించాలని, ఈ విషయంపై సెన్సార్ బోర్డు జోక్యం చేసుకుని సంబంధిత చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారత్ ఆదివాసీ పార్టీ నాయకులు పండా కృష్ణమూర్తి, పోతురాజు దొర తదితరులు పాల్గొన్నారు.

## "పబ్లిక్ గ్రీవెన్స్" మండల స్థాయి అధికారులు తప్పనిసరి...!

కొయ్యూరు తాసిల్దార్ కె. ప్రసాదరావు వెల్లడి...



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 7 :** మండలంలో మండల స్థాయిఅధికారులు తప్పనిసరిగా పబ్లిక్ గ్రీవెన్సుక విధిగా హాజరవ్వాలని కొయ్యూరు తాసిల్దార్ కె. ప్రసాదరావు తెలిపారు.జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామ జిల్లా వారి ఆదేశం మేరకు మండలంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం పబ్లిక్ గ్రీవెన్స్ కి సమస్యల గురించి ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో హాజరు కావాలి అని జిల్లా కలెక్టర్ కొయ్యురు మండలం ఆఫీసర్లు తప్పకుండ హాజరు కావలెను. కలెక్టర్ వారు ఆదేశాలు కావున ప్రతి ఒక్కరు కూడా ప్రతి సోమవారంలో 10. 30గంటల నుండి 1:00 వరకు హాజరు కావలెను అని తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజల యోగక్షేమాలే - పోలీసుల భద్రత...!





- కొయ్యూరు సంతలో విస్తృత అవగాహన కార్యక్రమం
- సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, మహిళల భద్రత, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన

**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 7:** ప్రజల యోగక్షేమాలే పోలీస్ శాఖ భద్రత అని కొయ్యూరు సి.ఐ. బమ్మిడి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాజేంద్రపాలెం వారపు సంతలో కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ ఆధ్వర్యంలో, సిబ్బంది కలిసి కొయ్యూరు వారాంతపు సంతలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామాల నుండి సంతకు వచ్చిన ప్రజలను నేరుగా కలిసి ప్రజల భద్రత, చట్టాల పట్ల అవగాహన మరియు సామాజిక బాధ్యతలపై సూచనలు, సలహాలు అందించారు.

ఈ సందర్భంగా సి.ఐ. బమ్మిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, నకిలీ లోన్ యాప్స్, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే సందేశాలు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, యూపీఐ పిన్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు తెలియజేయరాదని సూచించారు.

సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

అదేవిధంగా ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పిడుగులు పడే సమయంలో చెట్ల కింద నిలబడరాదని, బహిరంగ ప్రదేశాలలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, రైతులు వ్యవసాయ పనుల సమయంలో వాతావరణ హెచ్చరికలను గమనించాలని కోరారు.


గంజాయి నిర్మూలన మరియు మాదకద్రవ్యాల నియంత్రణ అంశంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. గంజాయి సాగు, రవాణా, నిల్వ, విక్రయం వంటి చర్యలు చట్టరీత్యా తీవ్రమైన నేరాలని పేర్కొన్నారు. కొంతమంది వ్యక్తులు డబ్బు ఆశ చూపి గంజాయి రవాణాకు సహాయం కోరవచ్చని, అలాంటి ప్రలోభాలకు లొంగవద్దని హెచ్చరించారు. గంజాయి కేసుల్లో ఇరుక్కుంటే జీవితాంతం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. గిరిజన రైతులు గంజాయి సాగుకు బదులుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.

మహిళలపై నేరాల నివారణ గురించి మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుమానాస్పద సంఘటనలను ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని వివరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, గ్రామాలలో గంజాయి సాగు, రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సి.ఐ. గారు కోరారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని సంతకు వచ్చిన ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రజలు పోలీసుల సూచనలను ఆసక్తిగా విని తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.






## ఏపీఎఐఎంఎస్‌లో నమోదు ఉంటేనే ఎరువులు

- రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఏవో శివరామ ప్రసాద్



**కొయ్యూరు, పెన్ పవర్, జూన్ 7:** రైతులకు యూరియా, డీఏపీ తదితర రసాయన ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంపొందించేందుకు ప్రభుత్వం ఎపీఎఐఎంఎస్ (ఝాూ×మీా) విధానాన్ని అమలు చేస్తోందని కొయ్యూరు మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు ఎపీఎఐఎంఎస్‌లో నమోదైన ఆధారంగానే ఎరువుల కొనుగోళ్లకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. రైతులు తమ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, భూమి వివరాలు, సాగు చేస్తున్న పంటల సమాచారాన్ని సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 2025 నుంచి పంటల నమోదు ప్రక్రియ పూర్తిగా ఆటోమేటిక్ విధానంలో ఎపీఎఐఎంఎస్ ద్వారా జరుగుతోందన్నారు. రైతులు తమ పంటల వివరాలను ఒకసారి పరిశీలించి, ఏవైనా లోపాలు లేదా మార్పులు ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. భూమి యజమాని మరణించిన సందర్భాల్లో వారసులు సంబంధిత ధృవీకరణ పత్రాలతో రికార్డులను నవీకరించుకోవాలని సూచించారు. అలాగే కౌలు రైతులు తమ సాగు వివరాలను నమోదు చేయించుకోవడం ద్వారా ఎరువుల పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవచ్చని తెలిపారు. దేవాదాయ, ధార్మిక సంస్థల భూముల్లో సాగు చేస్తున్న రైతులు కూడా అవసరమైన పత్రాలతో నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులందరూ తమ వివరాలు ఎపీఎఐఎంఎస్‌లో సక్రమంగా నమోదయ్యాయో లేదో నిర్ధారించుకోవాలని, తద్వారా యూరియా, డీఏపీ వంటి ఎరువుల కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని శివరామ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్



**విశాఖ దక్షిణం పెన్ పవర్, జూన్ 7:** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించి న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆ ర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవా రం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు.

ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులతో పాటు అన్ని శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. ప్రజలు తమ ఫిర్యాదులు, వినతిపత్రాలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వ 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌ను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ శాఖలకు అందిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల పురోగతిని సమీక్షించనున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు అవసరమైన నివేదికలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని ఆదేశించారు.

## పెద్ది' సినిమాలో ఆదివాసీలను అవమానించే పదాలను తక్షణమే తొలగించాలి

- 'ఐస్టా' (AISTEA) డిమాండ్
- డైరెక్టర్ బుచ్చిబాబు, సెన్సార్ బోర్డు స్పందించకుంటే జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం.


**పాడేరు, పెన్ పవర్, జూన్ 7:** పెద్ది' (ూవసఎఱ) చలనచిత్రంలో ఆదివాసీలను ఉద్దేశించి పదేపదే వాడిన "కొండ నా కొడుకు.. కొండ నా కొడుకు." అనే డైలాగ్ , యావత్ ఆదివాసీ సమాజం యొక్క ఆత్మగౌరవాన్ని మరియు మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉందని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం (ూ×ూజూ) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ మసాడా ఈశ్వరరావు ప్రధాన కార్యదర్శి శ్రీ ముఖి శేషాద్రి,సిపిఎస్ (ఖూ) జిల్లా అధ్యక్షులు మోరీ మోహన్ మరియు ప్రధాన కార్యదర్శి సాగిన వెంకట్రావు లు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చలనచిత్రాలలో గిరిజనులను కించపరిచేలా, హీనపరిచేలా మాట్లాడటం చట్టరీత్యా నేరమని వారు గుర్తుచేశారు. చిత్ర దర్శకుడు బుచ్చిబాబు మరియు సెన్సార్ బోర్డ్ (జదీఖీజ) అధికారులు దీనిపై తక్షణమే స్పందించి, సినిమా నుండి ఆ వివాదాస్పద పదాలను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు.



ఈ విషయాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ (చీజూ) మరియు రాష్ట్ర ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్ళి, చిత్ర యూనిట్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేలా పోరాడతామని వారు పత్రికా ముఖంగా హెచ్చరించారు.

## నడుపూరి కుటుంబ ఆఫ్ సారీ కార్యక్రమంలో సిరమ్మ, ప్రదీప్ నాయుడు



**బిమిలి, పెన్ పవర్, జూన్ 07 :** నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగ మండ లం గుంపాం గ్రామంలో నడుపూరి అప్పల నాయుడు, దేవి దంపతుల ఏకైక కుమార్తె చి. మంజులత ఆఫ్ సారీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మతో పాటు ఆమె భర్త, నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయు డు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు చి. మంజులతను ఆశీర్వదించి, ఆమె కు శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, కార్యక్ర మం విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండలానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం "

ఏపీయూడబ్ల్యూజే చీపురుపల్లి డివిజన్ పాత్రికేయుల



**సమావేశం.చీపురుపల్లి, పెన్ పవర్ జూన్ 7:** పాత్రికేయుల సంక్షేమం, వృత్తిపరమైన హక్కుల సాధన కోసం జర్నలిస్టులంతా ఐక్యంగా పనిచేయాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో చీపురుపల్లి డివిజన్ పాత్రికేయుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ పి ఎస్ ఎస్ వి ప్రసాద్, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు రాధాకృష్ణ, విజయనగరం జిల్లా ఆడ్హాక్ కమిటీ చైర్మన్ ఎలిశెట్టి సురేష్‌కుమార్, కో-చైర్మన్ పాత్రో , కమిటీ సభ్యులు యుగంధర్, ఎం హరీష్‌కుమార్, రమణ, ఆరిపాక రాము, గణేష్,తదితరులు మాట్లాడారు. చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదం , గుర్ల , రాజాం, మండలాల నుంచి పలువురు పాత్రికేయులు సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటిత శక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టి సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడిటేషన్లు, ఆరోగ్య భద్రత, గృహ స్థలాలు, ఇతర వృత్తిపరమైన సమస్యల సాధనకు ఏపీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పాత్రికేయ మిత్రుల సంక్షేమం కొరకు వారి పిల్లల విద్యాభివృద్ధి కొరకు సంస్థ కృషి జరుగుతుందని ఈ సందర్భంగా నాయకులు వివరించారు. అత్యవసర సమస్యలతోపాటు, పాత్రికేయుల విద్య వైద్య ఆరోగ్య సమస్యలకు సంబంధించి సంఘం నిత్యం పని జరుగుతుందని ఎటువంటి సమస్యలు ఉన్న సంఘం దృష్టికి తీసుకురావాలని మండలాల వారీగా సంఘం మరింత బలోపేతం కావాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు...

## యోగాతోనే శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం.

- రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన.



**టెక్కలి, పెను పవర్ జూన్ 7 :** యోగాతోనే శారీరక దారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని రాష్ట్ర కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. కోటబొమ్మాలి కొత్తమ్మతల్లి దేవాలయం ఆవరణలో ఆరోగ్య చైతన్యానికి శ్రీకారం చుడుతూ యోగాంధ్ర ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా యువత, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేవాదాయశాఖ కమిషనర్ అదేశాలు మేరకు దేవస్థానం మండపంలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన సిబ్బంది, అర్చకులు, భక్తులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ యోగా శిక్షకులు దినబోని స్వామి నాయుడు ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన్య విధానాలపై సమగ్ర శిక్షణ అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల సం ఘం అధ్యక్షుడు బోయిన రమేష్, కొత్తమ్మతల్లి ఆలయ పాలకమండలి చైర్మన్ కోరాడ గోవిందరావు, ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, కమిటి సభ్యులు దేవాది లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి రాజ్యసభకు సానా సతీష్ బాబు





**కాకినాడలో టీడీపీ శ్రేణుల సంబరాలు**

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 7:** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును రెండోసారి రాజ్యసభకు పార్టీ అధిష్టానం ఎంపిక చేయడంతో కాకినాడలో సంబరాలు అంబరాన్నంటాయి. నగరంలోని ఆయన కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు.పార్టీ జెండాలు, నినాదాలతో కార్యాలయ పరిసరాలు కళకళలాడగా, డప్పులు, తీన్మార్ బృందాల హోరునాదాల మధ్య కార్యకర్తలు నృత్యాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. భారీగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ఒకరినొకరు అభినందించుకున్నారు. రోజంతా కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సానా సతీష్ బాబును మరోసారి రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేయడం ఆయన పార్టీ పట్ల చూపిన విధేయత, నిబద్ధత, సేవలకు లభించిన గుర్తింపుగా అభివర్ణించారు. పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు.రాజ్యసభ సభ్యుడిగా తన పదవీకాలంలో కాకినాడ నగరంతో పాటు జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ విభాగానికి ఆధునిక వైద్య పరికరాల అందజేత, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాల కల్పన, 53 వారాలపాటు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి కార్యక్రమాలు విశేష ఆదరణ పొందాయని అన్నారు.అదేవిధంగా కాకినాడలో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్ నిర్వహణ, నగరానికి క్రికెట్ స్టేడియం తీసుకురావడానికి చేసిన ప్రయత్నాలు, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పలు సేవా కార్యక్రమాలు ఆయన ప్రజాసేవా దృక్పథానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సేవలకు గుర్తింపుగానే పార్టీ అధిష్టానం మరోసారి రాజ్యసభ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యసభలో రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణతో పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలపై సానా సతీష్ బాబు మరింత సమర్థంగా తన గళాన్ని వినిపిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సానా సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్నీ), ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్,బాలకృష్ణ, ఆనంద్ న్యూటన్,గింజాల శ్రీనివాస్, జున్నూరు బాబ్జీ, దుర్గాప్రసాద్, సిరియాల కొండబాబు, అంకంరెడ్డి రామానాయుడు, అప్పికొండ వీవీఎన్ స్వామి, పాలిక సతీష్,ముత్యాల అనిల్,రామదేవ్ సీతయ్య దొర, కాకరపల్లి చలపతిరావు,కామాడి దశరథ్, కోటిపల్లి సతీష్,అజయ్, చీకట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి

- జిల్లా శాలివాహన సంక్షేమ సంఘ అధ్యక్షునిగా పుల్లేటికుర్తి రత్నం



**అంబాజీపేట, ,పెన్ పవర్, జూన్ 7:**డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాలివాహన సంక్షేమ సంఘ అధ్యక్షునిగా పుల్లేటికుర్తి రత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాచవరం కుమ్మరి శాలివాహన సంఘ భవనంలో జిల్లా శాలివాహన సంక్షేమ సంఘ సమావేశం సంఘ మాజీ అధ్యక్షుడ మానేపల్లి వీరబ్రహ్మం అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాలి శ్రీనివాస్ వడయార్, ప్రధాన కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి, సంఘ సలహాదారుని దొడ్డిపట్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు త్రిమూర్తులు, ఉపాధ్యాక్షులు అంబటి వెంకట సుబ్రహ్మణ్యం, సంయుక్తత కార్యదర్శి తాడినాటి శ్రీనివాస్; నియోజకవర్గ ఇన్చార్జిలు పి.గన్నవరం తాడినాటి రామకృష్ణ. అమలాపురం ఏడిద రమేష్, రాజోలు పుల్లేటికుర్తి శివాజి, కొత్తపేట దేవగుప్తాపు నాగేంద్ర, ముమ్మిడివరం దొడ్డిపట్ల శ్రీరామచంద్రమూర్తి, ట్రెజరర్గా సఖినేటిపల్లి పెద్దిరాజులు ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షులుగా పాలకొల్లు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా ఆదుర్తి ఆదిత్య, ప్రచార కార్యదర్శిగా పేరూరు సూరిబాబులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని సంఘ నాయకులు, పెద్దలు అభినందనలు తెలిపారు.

## టిడిపి కో కన్వీనర్ డివి జన్మదిన వేడుకలు.



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 7:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎం.పి.పి. పి.గన్నవరం నియోజకవర్గం టిడిపి కో కన్వీనర్ దాసరి వీర వెంకటసత్యనారాయణ, పుట్టినరోజు వేడుకలు పెదపూడిలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కో కన్వీనర్ డి.వి.వి. ని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి అందరికీ పంచారు. మండల టిడిపి అధ్యక్షులు గుడాల ఫణి, ప్రధాన కార్యదర్శి రవణం రాము, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు తిరుమనాదం వీర హనుమంతురావు, మండల టీడీపీ కార్యదర్శి గుంటూరి మురళి కృష్ణంరాజు. పుల్లేటికుర్రు సొసైటీ సభ్యులు పెచ్చెట్టి హరిబాబు, నాయకులు చిక్కం పల్లంరాజు, చిక్కం యేసు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## జగ్గంపేటలో పోలీసుల సైకిల్ ర్యాలీ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 7:** ఫిట్ ఇండియా మరియు ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలు ప్రకారం పెద్దాపురం ఎస్డిపిఓ ఏబిజి తిలక్, జగ్గంపేట సీఐ బి.తిరుపతిరావు పర్యవేక్షణలో ఫిట్ ఇండియా మూమెంట్ లో భాగంగా జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు సిబ్బందితో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం వలన శారీరిక దృఢత్వాన్ని, ఆరోగ్యకర జీవనశైలిని, పర్యావరణ పరిరక్షణ కలుగుతుందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ జగ్గంపేట పోలీస్ స్టేషన్ వద్ద నుంచి మొదలుకొని సర్వీస్ రోడ్ మీదుగా జేవియర్ జంక్షన్ నుంచి జగ్గంపేట మెయిన్ రోడ్, గోకవరం రోడ్డు మీదుగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సైకిల్ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు.


## అన్నవరం స్వామివారిని దర్శించుకున్న ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా



**పెన్ పవర్, జూన్ 7:**అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే) శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి
(ఈ ఓ ) నల్లం సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు ఆమెకు వేదాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఈఓ సూర్య చక్రధరరావు ఎమ్మెల్యేకు స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును మరియు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్, యాళ్ల జగదీశ్, బద్ది రామారావులతో పాటు స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు వీర్ల సూరిబాబు, బొమ్మిడి సత్యన్నారాయణ, రాజల చిట్టిబాబు, పలివెల సతీష్, బండారు సురేష్, మద్దు వీరబాబు, ఖండేపల్లి నేరిబాబు, పిల్లి ప్రసాద్, రాయవరపు శ్రీను మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైపాస్ లో ఘోర రోడ్డు ప్రమాదం






- ద్విచక్ర వాహనాన్ని 'ఢీ' కొట్టిన టిప్పర్ లారీ
- సామర్లకోటకు చెందిన దంపతులు దుర్మరణం

**కాకినాడ బ్యూరో ( గొల్లప్రోలు) పెన్ పవర్, జూన్ 7:**గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ శివారులోని జాతీయ రహదారిపై ఆదర్శ కాలేజీ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సామర్లకోటకు చెందిన భార్యాభర్తలు దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సామర్లకోటకు చెందిన జురెడ్డి వెంకట సూర్యనారాయణ (45), ఆయన భార్య అరుణ కుమారి ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ వేడుక ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బయలుదేరగా చేబ్రోలు శివారులోని జాతీయ రహదారిపై మార్గమధ్యంలో వీరి ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన జురెడ్డి వెంకట సూర్యనారాయణ తల పగిలి అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అరుణ కుమారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ, కొద్దిసేపటికే ఆమె కూడా తుదిశ్వాస విడిచారు. సమాచారం అందుకున్న గొల్లప్రోలు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదం ఏ విధంగా జరిగింది, దీనికి బాధ్యులెవరు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అప్పటివరకు సంతోషంగా గడిపిన దంపతులు తిరిగి రాని లోకాలకు వెళ్లడంతో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు



- అధికారుల నోటీసులు బేఖాతరు

**డుంబ్రిగుడ పెన్ పవర్, జూన్ 7:** డుశీబ్రిగుడ మండల కేంద్రములోని గుంటసీమకు వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డుకి ఆనుకోని అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారు. అధికారులు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు ఏజెన్సీ ప్రాంతంలో విరుద్ధమని నోటీసులు ఇచ్చిన పట్టి పట్టనట్టు భవనాలు మరియు వాణిజ్య సముదాయాలు నిర్మాణాలు చేపట్టడం చాలా దారుణమని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో బహుళ అంతస్తుల కు సంబంధించి అనుమతులు లేకపోయినా రాజకీయ అండతో అధికారులను భయబ్రాంతులకు గురిచేసి గ్రామకంటం కు సంబంధించిన భూములలో అక్రమంగా గృహాలు,వ్యాపార కిరాణా దుకాణాలు నిర్మాణాలు చేపట్టడం చాలా దారుణమని జరుగుతున్న ఎటువంటి అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాల్సిఉందని అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని నోటీసులు లేకుండానే నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి. అయినా అధికారులు చోద్యం చూస్తున్నారని అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొంతమందికి అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు
ఇచ్చినట్టు చేతులు దులుపుకుంటున్నారు. అని విమర్శలు ఉన్నాయి.వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందేందుకు రైతులు ఈ-కేవైసీ, బ్యాంకు ఖాతా వివరాలు సరిచేసుకోవాలి

- రైతులకు ఏవో సాంబశివరావు సూచన

**కొయ్యూరు, పెన్ పవర్, జూన్ 7:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం 2026-27 రెండో సంవత్సరం తొలి విడత ఆర్థిక సహాయం జూన్ మూడో వారంలో విడుదల కానున్న నేపథ్యంలో రైతులు తమ వివరాలను వెంటనే సరిచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాంబశివరావు సూచించారు. పథకానికి సంబంధించి ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న రైతులు జూన్ 9వ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ-కేవైసీ రిజెక్ట్ అయిన రైతులు తమ ఆధార్ వివరాలను అందజేస్తే సంబంధిత ఉన్నతాధికారుల కార్యాలయం ద్వారా యాక్టివేట్ చేయించే చర్యలు తీసుకుంటామని చెప్పారు.గత ఏడాది రెండో విడతలో రైతు జీవించి ఉన్నప్పటికీ "డెత్"గా నమోదైన కేసులు, అలాగే "ఇన్‌కమ్ ట్యాక్స్ పేయర్"గా చూపించి అర్హులైన రైతులు పథకం నుంచి తప్పించబడినట్లయితే వారి వివరాలను మండల వ్యవసాయ అధికారులకు అందజేయాలని కోరారు. సంబంధిత సమాచారాన్ని ఎక్సెల్ ఫార్మాట్‌లో, రైతుల సంతకాలతో సమర్పించాలని సూచించారు.అదేవిధంగా ఎన్‌పీసీఐ ఇనాక్టివ్ ఖాతాలను యాక్టివేట్ చేసుకున్న రైతుల ఖాతాలకు కూడా పథక నిధులు జమయ్యే అవకాశం ఉందని తెలిపారు. పథకానికి సంబంధించిన అన్ని మార్పులు, సవరణలు జూన్ 9వ తేదీలోగా పూర్తిచేయాలని, అనంతరం లబ్ధిదారుల జాబితా ఖరారు చేయబడుతుందని పేర్కొన్నారు.ఒకసారి జాబితా ఖరారైన తర్వాత మరో ఏడాది వరకు ఎటువంటి మార్పులు, అభ్యంతరాలు లేదా గ్రీవెన్స్‌లకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను వెంటనే ధృవీకరించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాంబాశివ రావు విజ్ఞప్తి చేశారు.



# ఇంటి నిర్మాణ పనుల్లో విషాదం.. కరెంట్ షాక్‌తో యువకుడు మృతి





**కరెంట్ షాక్ బలి.. కట్టుంగ గ్రామంలో విషాదఛాయలు**

**పెన్ పవర్ ఆత్రేయపురం జూన్ 7:** ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన ఓబా దిలీప్ (28), జాన్సన్ కుమారుడు, కొత్తగా నిర్మిస్తున్న ఇంటి పనుల్లో నిమగ్నమై ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి గోడలను తడిపే పనిలో ఉన్న దిలీప్ అనుకోకుండా విద్యుత్ ప్రవాహానికి గురయ్యాడు. తీవ్ర షాక్‌కు గురైన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై మృతుడి తండ్రి జాన్సన్ శనివారం6 పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆత్రేయపురం ఎస్సై ఎస్ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. యువకుడు ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామస్థులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న దిలీప్ మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఉత్తమ విద్యా ప్రమాణాలతో ఘనంగా ప్రారంభమైన 'శ్రియం' ప్రీ స్కూల్





**కాకినాడ, పెన్ పవర్, జూన్ 7:** చిన్నారుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా స్థాపించబడిన 'శ్రియం' ప్రీ స్కూల్ శాంతినగర్‌లో ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై పాఠశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు సంస్కారం, సృజనాత్మకత, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం అందించే లక్ష్యంతో శ్రియం స్కూల్ ప్రారంభించడం అభినంద నీయమని అన్నారు. స్కూల్ సెక్రటరీ లహరిప్రియ ఉత్తమ ప్రమాణాలతో విద్యను అందిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రాజమహేంద్రవరం వైద్య, ఆరోగ్య సేవల ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ పద్మాశశిధర్ మాట్లాడుతూ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, సురక్షిత మైన వాతావరణం, ఆటలు మరియు విద్యను సమన్వయం చేసే ప్రత్యేక కార్యక్రమాలు ఉండటం విశేషమన్నారు. చిన్నారుల మేధో, శారీరక, సామాజిక అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు శ్రియం స్కూల్‌లో అందుబాటులో ఉండటం కాకినాడ వాసులకు మంచి అవకాశమని పేర్కొన్నారు. శ్రియం స్కూల్ సెక్రటరీ లహరిప్రియ మాట్లాడుతూ క్రీడో ఆధారిత అంతర్జాతీయ ప్రమాణాల ప్రీ-స్కూల్ విద్యా విధానం, ఆటల ద్వారా నేర్చుకునే పద్ధతి, పిల్లల కేంద్రిత అభ్యాస విధానం, ప్రత్యేక లెర్నింగ్ మెటీరియల్స్‌తో అనుభవాత్మక విద్యను అందిస్తామని తెలిపారు. స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ భాష, గణితం, జీవన నైపుణ్యాలకు బలమైన పునాది వేస్తామని చెప్పారు. శ్రియం స్కూల్ డైరెక్టర్ ద్వారంపూడి రామ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆనందదాయకమైన, సురక్షితమైన అభ్యాస వాతావరణంతో పాటు శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ వికాసంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. బలమైన విద్యా పునాదియే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్. లక్ష్మీరాజ్యం, ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, డైరెక్టర్ శృతి రెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ నల్లమిల్లి దీపక్ రెడ్డి, డైరెక్టర్ సుగుణారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ శుభశేఖర్ రెడ్డి, డాక్టర్ మాధురి, డాక్టర్ సి ఆర్ రెడ్డి, డాక్టర్ మల్లిక, రెడ్డి అసోసియేషన్ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు శ్రియం ప్రీ స్కూల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, విద్యారంగంలో సంస్థ విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

**బీఎల్ఏలు బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు**






**రావులపాలెం, పెన్ పవర్ జూన్ 7:** ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లు పూర్తి అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. ఆదివారం రావులపాలెంలోని కాపు కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రధాన కమిటీ, అనుబంధ కమిటీల సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 15 నుంచి జూలై 15 వరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించనున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని 262 బూత్‌లకు చెందిన బీఎల్ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరును నమోదు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి ఓటరుతో ఫారం-2ను సక్రమంగా పూర్తి చేయించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, కో-ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, యూనిట్ కో-ఇన్‌చార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మల్లిశాల స్వామీజీకు సిద్ధ శిరోమణి బిరుదు



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 7:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గత 5వ తేదీన హైదరబాద్ తెలుగు యూనివర్సిటిలో సిద్ధ శిరోమణి బిరుదు అందుకున్నట్లు మల్లిశాల స్వామీజీ తెలిపారు. ఆదివారం మల్లిశాల ఆశ్రమం వద్ద మీడియాతో మాట్లాడుతూ గత 2000 సంవత్సరం ఇక్కడే ఉంటూ తపోదీక్ష చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతిలో లభించే వనమూలికలు ద్వారా 2002 నుండి వైద్యాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుండి ప్రజలకు ఏమి ఆశించకుండా వైద్యం చేయడం జరుగుతుందన్నారు. దాన్ని గుర్తించి ఈ బిరుదును హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీలో హర్యాన మాజీ గవర్నర్ ఐనటువంటి బండారు దత్తాత్రేయ గారు చేతులు మీదగా అందించి సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన శిష్యులు మాట్లాడుతూ సిద్ధరామయ్య గురువు ప్రకృతిని పరిరక్షిస్తూ ప్రకృతిలోని మొక్కలు ద్వారా వైద్యం చేస్తూన్నారన్నారు. ప్రకతిని కన్న తల్లిగా వృక్షాలను కన్నబిడ్డల్లా కపాడుకంటున్నారన్నారు. బిరుదు అందుకున్నందుకు ఆయనను అభినందిస్తున్నామన్నారు. అలాగే మల్లిసాల గ్రామ ప్రజలు, జగ్గంపేట నియోజకవర్గ ప్రముఖులు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.

# నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

- క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలి.
- సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో సి ఐ, బిఎస్ అప్పారావు, ఎస్సై, లక్ష్మీకాంతం.



**కిర్లంపూడి/పెన్ పవర్, జూన్, 7:** నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండడమే కాకుండా, క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్, బిఎస్ అప్పారావు, ఎస్ ఐ, ఎస్ లక్ష్మీకాంతం యువతకు పిలుపునిచ్చారు.

కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఐపిఎస్ ఉత్తర్వులతో, పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ ఆదేశాలతో ఫిట్ ఇండియా- సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమంలో భాగంగా ప్రత్తిపాడు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రపంచ సైకిల్ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ప్రత్తిపాడు సీఐ బి.ఎస్ అప్పారావు, ఎస్సై, ఎస్ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, మాదకద్రవ్యాల బారిన పడకుండా చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి.. ఫిట్‌నెస్‌కు ఎస్ చెప్పండి" అనే సందేశంతో పోలీసులు ప్రత్తిపాడులోని ప్రధాన వీధుల గుండా సైకిల్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ, బి ఎస్ అప్పారావు, ఎస్సై, ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది గోవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 'పెద్ది' సినిమా విజయంతో థియేటర్లకు కొత్త కళ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 7:** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన పెద్ద సినిమా భారీ విజయం కావడంతో థియేటర్లకు మళ్ళీ కొత్త కళ వచ్చిందని శ్రీ వీరాంజనేయ ఫిలిమ్స్ అధినేతలు కొత్త శివ, బూర్లు సాయి అన్నారు. ఆదివారం జగ్గంపేట శ్రీ నాగేశ్వరా థియేటర్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తర్వాత ఆరు నెలలుగా సరైన సక్సెస్ లేక థియేటర్లు వెలవెలబోతున్న సమయంలో రామ్ చరణ్ రూపంలో బుచ్చిబాబు డైరెక్ట్ చేసిన పెద్ది సినిమా సక్సెస్ అయి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందడంతో థియేటర్లు కళకళలాడుతున్నాయన్నారు . ఈ సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో థియేటర్ మేనేజర్ సింగులూరి వీరబాబు, సిబ్బంది నవీన్, చింటు, తేజ తదితరులు ఉన్నారు.

# గెద్దపేట యువత సేవా కార్యక్రమం



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 7:** భానుడు భగభగలతో మండుతున్న ఈ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు జగ్గంపేట గ్రామ గెద్దపేట యువకులు ముందుకు వచ్చారు. ఆదివారం స్థానిక గెద్దపేటలోని రామకోలు వద్ద యువకుల ఆధ్వర్యంలో చల్లటి రస్నా డ్రింక్‌ను ఏర్పాటు చేసి, ఆ మార్గంలో వెళ్తున్న బాటసారులు, వాహనదారులు, విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు చల్లటి తాగునీరు అందించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. యువకుల సేవా స్ఫూర్తిని స్థానికులు, ప్రయాణికులు అభినందించారు.

# లింగారి గూడెంలో మురుగు కాలువలు ప్రమాదకరంగా మారాయి





**ఏలూరు జూన్ 7 పెన్ పవర్ :** ఏలూరు మండలంలోని మాదేపల్లి శివారు కాలనీ లింగారి గూడెంలో మురుగు కాలువలు ఛిద్రమై మరుగు పేరుకుపోయి,కొన్ని చోట్ల ప్రమాదకరంగా మారాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గ్రామ పంచాయితీ పాలనాధికారులు కాలనీవైపు కన్నెత్తి చూడడంలేదని,కాలనీలోని డ్రైన్లలోని మురుగు వారాల తరబడి పేరుకుపోయి దుర్వాసన వెదజల్లు తున్నాయని,కార్యదర్శి పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుధ్యం క్షీణిస్తోందని,ఇంటింటా చెత్త సేకరణ విధిగా నిర్వహించాల్సి ఉన్నా సక్రమంగా చెత్త సేకరణ జరగడంలేదని,స్వచ్చాంధ్ర-స్వర్ణాంధ్రకార్యక్రమాలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వ్యక్తమౌతున్నాయి. డ్రైన్లలోని మురుగును వారానికోమారు మొక్కుబడిగా తీసి డ్రైన్ల గట్లపై వేస్తు, తొలగించిన పూడికను తరలించడం లేదని, డ్రైన్లలో దోమల నివారణ మందులు,పారిశుధ్యం క్షీణించిన ప్రాంతాల్లో బ్లీచింగ్, దోమలు నివారణకు ఫాగింగ్ వంటి చర్యలు తీసకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.మండల స్దాయి పర్యవేక్షణాధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## కూటమి ప్రభుత్వ ద్వంద నీతి పై ద్వజమెత్తిన కె ఆర్ పి ఎస్

- పవన్ కళ్యాణ్ పై కాపుల పై వ్యాఖ్యలకు ఖండన
- మీడియా సమావేశంలో కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు



**రాజమహేంద్రవరం పెన్ పవర్, జూన్ 7:**ఎన్నికల ముందు కాపు సామాజిక వర్గాల చేత ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కూటమీ ప్రభుత్వం కాపుల సమస్యలను పరిష్కారించడంలో ద్వందనీతిని పాటిస్తున్న వైఖరి పై కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ద్వజమెత్తారు. ఇటీవల ఒక సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాపులను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. స్థానిక పుష్కర ఘాట్ లో శ్రీ కన్య కన్వెన్షన్ హాల్లో ఆదివారం కాపు రిజర్వేషన్ పోరాట సమితి, కాపు రాజ్యాధికార పోరాట సమితి, కాపు రక్షణ చట్ట పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభ రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాసు అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి చంద్రబాబు ప్రభుత్వం కాపు రిజర్వేషన్లలో వివక్షత పాటిస్తుందని విమర్శించారు. చంద్రబాబు వ్యతిరేక విధానాలను ప్రధాని మోడీ దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రంలో కాపులకు న్యాయం జరగకపోతే పరిష్కరించకపోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామన్నారు. రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాద్ రావు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదిగిన విద్యా ,ఉద్యోగ ఉపాధి, రాజకీయ అవకాశాల్లో అన్యాయం చేస్తుందని విమర్శించారు. దేశంలో కోర్టులు కొట్టేసిన ముస్లిం మత మైనారిటీలకు కూటమి ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయడం వ్యతిరేకిస్తున్నామన్నారు కాపుల సమస్యలను పరిష్కరిస్తారని, ఉద్ధరిస్తారని భావించిన పవన్ కళ్యాణ్ కాపులను పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. బిసి ల కులానికి, రక్షణకు సంబంధం ఏముందని కాపులకు రక్షణ చట్టం కావాలన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ జెటి రామారావు కాపులను అవహేళన గా మాట్లాడిన పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఉపసరించు కోవాలని, వెంటనే రాజీనామా చేయాలని చేశారు. బడుగు, బలహీన వర్గాలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లను కూటమి ప్రభుత్వం కుల, మత ల పరంగా ద్వంద విధానాలు పాటిస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో సమితి నాయకులు మాసాబత్తుల శ్రీనివాసు, జానపాముల నాగేంద్ర కుమారు, వంగ ఆంజనేయులు ,కాకిలేటి హరినాథ్, బోడపాటి పెదబాబు , కోపల్లి సత్య, జవాది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల ఊహించని అభివృద్ధి



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 07:**ఎవరికి ఏ కష్టం వచ్చినా కులం, మతం, ఏ రాజకీయ పార్టీ అని చూడకుండా అందరివాడిగా తక్షణమే స్పందించి ఆదుకునే ఉన్నత వ్యక్తిత్వం గల బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యే కావటం తాడేపల్లిగూడెం ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారని గూడెం మండల జనసేన నాయకులు పేర్కొన్నారు.కూటమి పాలన రెండేళు పూర్తయిన సందర్భంగా,తాడేపల్లిగూడెం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు అడపా ప్రసాద్ ఆధ్వర్యంలో, జగన్నాధపురం గ్రామంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో తాడేపల్లిగూడెం మండలం నరకంగా మారిందని, రోడ్లు లేక మండలంలో ఏ గ్రామానికి వెళ్లాలన్నా ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారని అన్నారు.వైసిపి అవినీతి, అక్రమాలను భరించలేక ప్రజలు ఆ పార్టీని చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు.రెండేళ్లు గడిచినా ఇంకా ఆ పార్టీ గుణపాఠం నేర్చుకోలేదని విమర్శించారు. వైసిపి ప్రవర్తన మార్చుకోకపోతే ప్రస్తుతం 40శాతం అని చెప్పుకుంటున్న ఓట్ల శాతం 4 శాతానికి పడిపోక తప్పదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లా విజయవంతమైన సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వెన్నుపోటు అంటూ వైసీపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంటే వైసీపీ నేతలకు కళ్ళు కనిపించడం లేదన్నారు. తాడేపల్లిగూడెం మండలంలో నవాబ్ పాలెం, అప్పారావుపేట, మాధవరం, వెంకట్రావు పాలెం తదితర గ్రామాల ప్రధాన రహదారులు వైసిపి పాలన లో శిథిలావస్థకు చేరాయని అన్నారు. బొలిశెట్టి ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నియోజకవర్గంలోని రోడ్లన్నిటిని పూర్తిచేయాలనే సంకల్పంతో రోడ్ల నిర్మాణం చేపట్టి రెండేళ్లలో పూర్తిచేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కిందని అన్నారు.అభివృద్ధి తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి తన సొంత నిధులతో భారీ ఎత్తున చేస్తున్న దానధర్మాలు, సేవా కార్యక్రమాలు అపూర్వమని అన్నారు. జనసేన కార్యకర్త ఎవరైనా మరణిస్తే తన సొంత నిధులు 5లక్షలు ఇచ్చి ఆదు కుంటారని, ఇతర పార్టీలకు చెందిన వారు,గత ఎన్నికల్లో తన ఓటమికి పనిచేసిన వారైనా ఆపద వస్తే ఆదుకోవడంలో ఆయనే ముందుంటారని అన్నారు. ఆయన కార్యదక్షత, దాతృత్వం, ఉత్తమ నాయకత్వం కారణంగా రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ ల తర్వాత అత్యధిక చరిష్మా కలిగిన నేత గా నిలిచారని అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోనూ ప్రథమ స్థానంలో నిలిపే విధంగా నిజాయితీగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టికి ప్రజలందరూ అండగా నిలవాలని వారు కోరారు. ఈ సమావేశంలో గూడెం మండల జనసేన నాయకులు మాట్లాడారు.

# క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు పూర్తిగా నిర్మాణం చేయాలి





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జూన్ 07:**ఎలా అగ్రహారం గ్రామంలో తాడేపల్లిగూడెం రూరల్ మండలం బిజెపి పార్టీ మండల సమావేశం మండల అధ్యక్షుడు సమయ మంతుల కాశి అధ్యక్షత వాహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మండల ఇన్చార్జ్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బూత్ కమిటీలు పూర్తిగా నిర్మాణం చేయాలని వాటి స్థానంలో శక్తి కేంద్ర ఇన్చార్జిలుగా మండల పదాధికారులు నియమించుకోవాలని 12 సంవత్సరాలు ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ప్రజా సమస్యల పట్ల బిజెపి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతం చేయడానికి అందరం సమిష్టిగా కృషి చేయాలని బిజెపి నరసాపురం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి పిలుపుమేరకు అన్ని మోర్చా కమిటీలు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాలని కార్యకర్తల నిర్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లి రాజశేఖర్ నల్లూరి శ్రీనివాస్ అడవటి అప్పారావు బాపూజీ ముళ్ళపూడి రత్నాజీ తదితరులు పాల్గొన్నారు

## గురకలపేటలో కదలని మురుగు.. కాలనీ వాసులకు తప్పని ఇబ్బందులు





**ఏలూరు జూన్ 7 పెన్ పవర్ :** ఏలూరు మండలం మాదేపల్లి పంచాయితీ పరిధిలోని శివారు కాలనీ గురకల పేటలో కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగు కదలక అపరిశుభ్రంగా తయారయ్యాయని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.పంచాయితీ సిబ్బంది ఇటు వైపు కన్నేత్తి చూడడంలేదని వ్యాఖ్యానిస్తున్నారు.కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా గత ప్రశుత్వ హాయాంలో ఈ కాలనీ వమౌళిక సదుపాయాలకు నోచుకోలేదు.కాలనీలో ఎక్కడికక్కడ చెల్తా చెదారాలతో కాలువలు పూడుకు పోవడంతో మురుగునీరు పారుదల ఉండడంలేదని,పలు చోట్ల మురుగు తిష్టవేసి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. దోమల తీవ్రతకు ప్రజలు కాలనీవాసులు అల్లాడిపోతున్నారు.రాత్రి సమయాల్లో కంటిపైకునులు ఉండడంలేదని,సాయంత్రమైతే దోమలు చుట్టుముడుతున్నాయని,ఇదే పరిస్దితి కొనసాగితే రోగాల బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పారిశుధ్య సిబ్బంది ఈ కాలనీని రోజులుగా విస్మరించడంతో అక్కడ మురుగుకాలువ ఆనవాళ్లే లేకుండా పోయింది.ఈ కాలనీలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. పారిశుధ్యవిషయమై పంచాయితీ అధికారులకు ఎన్ని సార్లు విన్నివించినా పట్టించుకుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. డ్రైయిన్లలో పూడిక తీత,బీ ?లచింగ్,ఫాగింగ్ వంటి చర్యలు లేక కదలని మురుగుతో దోమలతో ఇబ్బందు తప్పడంలేదని వాపోతున్నారు.గ్రామ పంచాయితీకి ప్రత్యేక అధికారుల పాలనవచ్చినా, పర్యవేక్షణ అధికారులు ఈ కాలనీ సమస్యలు పరిష్కారం కావడంలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంభందిత అధికారుల స్పందించి కాలనీలోని పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు

# బోరు మంటున్నాయి



**ఏలూరు జూన్ 7 పెన్ పవర్** : వేసవి వచ్చిందంటే భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి.అవసరాలకు సరిపడానీరు దొరకడం కష్టంగా మారుతోంది.నగర పాలక సంస్ద పరిధిలోని పలు డివిజన్లలో కాలనీ ప్రజలు చేతిపంపులపైనే ఆధారపడతారు.అవి కూడా మరమ్మతులకు గురికావండంతో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడంలేదు.ఏలూరు నగరంలో 50 వివిజన్లలో 2.లక్షల 75 వేల జనాభా ఉంది 1లక్షా 50వేల కుటుంబాలు నివసిస్తున్నాయి.నగర వ్యాప్తంగా దాదాపు 350 వరకు చేతి పంపులు ఉన్నాయి.కుళాయిల్లో నీరు రాని సమయంలో స్దానికులు వీటిపైనే ఆధారపడతారు.వీటిలో 70 శాతం మరమ్మతులకు గురయ్యాయి.చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకపోవడంతో తుప్పుపట్టి శిధిలోవస్దకు చేరుతున్నాయి.కొన్ని ప్రాంతాల్లో సిమ్మెంట్‌రోడ్డుకు సమాంతరంగా బోర్లు ఉండడంతో నీరు పట్టుకునేందుకు ఉపయోగపడడంలేదు.సిమ్మెంట్ రోడ్లు నిర్మించే గుత్తేదారులు బోర్ల ఎత్తును పెంచకుండా వేస్తున్నారు.వీరి నిర్లక్ష్యం..ప్రజలకు శాపంగా మారుతోంది.గజ్జెల వారి చెరువు ప్రాంతంలో దుకాణదారులు బోర్లను ఆక్రమించేశారు.ఇంజనీరింగ్ విభాగంలో చేతి పంపులను పర్యవేక్షించేందుకు సిబ్బంది ఉన్నారు.బడ్జెట్ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నా..ఇవి మరమ్మతులకు నోచుకోవడంలేదు.18వ డివిజన్‌లో పడమర లాకులకు వెళ్లే దారిలో ఎఫ్.సి.పి నిధులతో 2008 లో డ్రిప్ హ్యాండ్ బోరు నిర్మించారు. 6నెలలకే మరమ్మతులకు గురైంది అప్పటి నుండి మున్సిఫల్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది దీనిని పట్టించుకోలేదు.అధికారులు స్పందించి చేతి పంపులకు మరమ్మతులు చేయించాలని నగర వాసులు కోరుతున్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com